(మిదేకథ)

సైమావతి

'అష్టంతి లిఖిన కథ'

అరోజు దేవకి బ్యాంకుకు తీసుకెళ్లి ... ఇంటికి కారులో నుంచి కోడుమీదకు రాగానే వెనకనుంచి "హే బ్యూటీ ..... శ్రీ దేవి బ్యూటీ ..." అంటూ వినిపించే కేకకి ఉలిక్కిపడుతూ వెనక్కు తిరిగింది.

వాళ్ళే ... వారం రోజులనుంచి పెద్ద న్యూసెన్స్‌గా తయారయ్యారు దేవకికి. ఇద్దరు టీనేజ్ బాయ్స్ ..... వాళ్ళు క్లాస్‌లకి వెళ్లకుండా ఏటెండ్ అవుతారో ఆ పరమాత్ముడికే ఎరుక! ... ఇరవై నాలుగ్గంటల్లో పధ్నాలుగంటలు ఆ. ఆ. లోనే... అంటే అమ్మాయిల ఆరాధనలోనే మునిగి తేలుతుంటారు.

ఎక్కడ కాపు కాస్తారో ఏమో గాని-దేవకి రోడ్డుమీదకి రావడం ఆలస్యం... "దొంగల జాడకనిపెట్టే కాపలాల్లా ..." ప్రత్యక్షమవుతుంటారు అక్కడ.

వాళ్ళ పీడ ఎలా వదిలించుకోవాలో అర్థంకావడంలేదు దేవకికి. ఇంటికి వెళ్ళిన తరువాత ఎందుకో కేలండర్ చూసేసరికి బ్రహ్మాండమైన ఐడియా జొరబడింది ఆమె మైండ్‌లో.

* * *

ఎప్పటిలా చెట్టుకింద అమ్మాయిలకోసం బీట్ వేస్తున్నారు మన హీరోద్వయం. "గురూ...గురూ!... ఈరోజు సూర్యుడుగానీ పడమర వైపు వచ్చేటట్టుకదా!...

కళ్ళు విప్పార్చి విస్మయంగా అంటున్న వెంకట్‌ను చూసి "కెప్టేవో డైరెక్ట్‌గా చెప్పి పర్దా కాయనా! ... మధ్యలో ఇంటర్‌ప్రిటేషన్లెందుకు ..." సీగరెట్ వెలిగించుకుంటూ చిరాగ్గా అన్నాడు రాజు.

"కొన్ని తర్వాత తెలుదుగాన్లే గురూ ... ఆ పచ్చేదేవరో తెలిస్తుంది..."

వెంకట్ మాటలో తొణికిసలాడుతున్న సంప్రదాయాలను చూసి రాజు నవ్వుతాడు.

అంతే ... అర్థరాత్రి వాలతో అతని నోరు తెరుచుకోవడం ... సదరు సిగరెట్ స్థానభ్రంశం చెంది కాలిపైపడి చురుక్కుమనిపించడం ఏకకాలంలో జరిగిపోయాయి.

రాయంచల మందగమనంతో వస్తున్న దేవకిని చూసేసరికి సంతోషంతో అతనికి అక్కడే డాన్స్ చేయాలనిపించింది.

"అవునా వెంకట్!... ఆ అమ్మాయి మన దగరకు ఎందుకు వస్తున్నట్లు? ... పైగా ఈ రోజు అలంకరణ కూడా ఏదో స్పెషల్‌గా ఉంది!... అటుచూడు ... బుక్‌లో నుంచి ఏదో తీస్తున్నట్లుగా ఉంది!" మెల్లగా వెంకట్ చెవిలో గుసగుసలాడాడు రాజు.

"అవును గురూ!...ఏదైనా లవ్ లెటరేమో! .. లక్ అంటే నీదే గురూ!... తంతే బూరెల బుట్టలో పడ్డట్టయింది నీపని..." వెంకట్ అభినందించాడు.

కించిత్తు గర్వంతో రాజు చాతి 'జమంద్రి జెలంత విశాలమయింది.

అంతలో మెరుపుతీగలా దగ్గరకొచ్చింది దేవకి.

"గుడ్‌మార్నింగ్ మిస్టర్..." అగిపోయిన దేవకికి "రాజు..." అంటూ అందించాడు వెంకట్.

"ఆ రాజుగారూ!... మీరంటే నాకుచాలా అభిమానం. ఐలైక్ యూ..."

చిరునవ్వులు చిలికిస్తున్న దేవకిని చూసి తబ్బిబ్బయ్యాడు రాజు.

"విశాలమైన ఆ నుదురు...నల్లటి ఆ ఉంగరాలజుట్టు... పెద్ద పెద్ద కళ్లు..." ఇక తర్వాతి మాటలు చెవికెక్కలేదు రాజుకి.

"ఆహా!...ఏమినాఅదృష్టం!... ఇంత అందమైన సుందరి ముందర నిలబడి నన్ను పొగుడుతుంటే... ఓహో!" రాజుకి కాళ్ళు భూమ్మీద నిలవడంలేదు.

"-అచ్చం మా అన్నయ్యలా ఉంటారు. మా అన్నయ్యంటే నాకెంతో ఇష్టం. దురదృష్టం!... ఐదారు నెలల క్రిందట యాక్సిడెంట్‌లో చనిపోయాడు. ప్రతి సంవత్సరాలీ పండుగరోజు మా అన్నయ్య చేతికి రాఖీ కట్టడం నాకలవాటు... మిమ్మల్ని చూస్తుంటే మాఅన్నయ్యే బ్రతికివచ్చినంత సంతోషంగాఉంది. ఈ రోజు రాఖీ పండుగ... అందుకే..." అంటూ నెమ్మదిగా పిడికిలి విప్పింది.

ఈసారి నిజంగానే రాజుకి కళ్ళు, చెవులు పనిచేయడం మానేసాయి.

ఆమె చేతిలో తళతళలాడుతూ ప్రత్యక్షమైన రాఖీని చూసేసరికి ధన్ మంటూ మూర్ఛపోయాడు ఆమాంతం.

బిత్తరపోయి చూస్తున్న వెంకట్‌తో "అరే!...ఇదేమిటి?... మీ ఫ్రెండ్‌కి ఏదైనా మూర్ఛల రోగం ఉందా?" దేవకి అమాయకంగా ముఖంపెట్టి అడిగింది.

తనను మింగేసేటట్లు చూస్తున్న వెంకట్‌తో "తొందరగామీ ఫ్రెండ్‌ను ఏదైనాహాస్పటల్‌కి తీసుకువెళ్ళండి. మరీ లేటైతే ప్రమాదం...అదిగో టాక్సీ వస్తున్నట్లుంది..."ఒక ఉచిత సలహా పడేసి ముసిముసిగా నవ్వుకుంటూ రోడ్డెక్కింది దేవకి. *